10 గేట్ల ద్వారా దిగువకు వెళ్తున్న నీరు

పెరిగినా.. తక్కువే...

కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సాగు విత్తే సమయం ముగిసింది. గతేడాది కంటే సాగు ఎక్కువే అయినా ఆశించిన రీతిలో సాగు కాలేదు. ముందుకు సాగడం లేదు. జిల్లా వ్యాప్తంగా సాధారణ సాగు విస్తీర్ణంలో ఇప్పటి వరకూ 42.99 శాతం విస్తీర్ణంలో మాత్రమే పంటలను సాగు చేశారు. నైరుతి రాకతో ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు కురిసినా.. తరువాత వర్షాలు పడకపోవడంతో విత్తనాలు విత్తేందుకు రైతులు జంకారు...

- సాధారణ సాగులో 43 శాతమే సాగు
- వర్షాలు పడకపోవడంతో జంకిన రైతులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

నైరుతి రుతుపవనాల రాకతో ఖరీఫ్ ప్రారంభంలో విస్తారంగా వర్షాలు కురిసాయి. కర్నూలు జిల్లా వ్యాప్తంగా జూన్ నెల సాధారణ వర్షపాతం 77.7 మిల్లీమీటర్లు కాగా 140 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జులై నెల సాధారణ వర్షపాతం 90.7 మిల్లీమీటర్లు కాగా ఇప్పటి వరకూ 56.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. దీంతో ఖరీఫ్‌లో విత్తనాలు విత్తేందుకు రైతులు వెనకడుగు వేశారు. దీంతో జిల్లాలో ఆశించిన స్థాయిలో సాగు కాలేదు. అయితే గతేడాది కంటే వర్షం కొంత మెరుగ్గా కురవడంతో గతేడాది కంటే సాగు పెరిగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని పంటల ఖరీఫ్ సాధారణ సాగు 10,48,052.5 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 4,50,515 ఎకరాల విస్తీర్ణంలో పంటలను సాగు చేశారు. సాధారణ సాగులో 42.99 శాతం మాత్రమే ఇప్పటి వరకూ సాగైంది. గతేడాది ఇదే సమయానికి 3,33,882.5 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. జిల్లాలో ఖరీఫ్ ప్రధాన పంట అయిన పత్తి సాధారణ సాగు 6,09,222.5 ఎకరాలు కాగా గతేడాది ఇదే సమయానికి 2,08,722.5 ఎకరాల్లో సాగు చేశారు. ప్రస్తుతం ఇప్పటి వరకూ 2,67,785 ఎకరాల్లో సాగు చేశారు. సాధారణ సాగులో 43.96 శాతం సాగైంది. మరో ప్రధాన పంట అయిన వేరుశనగ సాధారణ సాగు 1,47,422.5 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 77,465 ఎకరాల్లో విత్తనాలను విత్తారు. సాధారణ సాగులో 52.55 శాతం పంట సాగైంది. గతేడాది ఇదే సమయానికి 61,750 ఎకరాల్లో మాత్రమే వేరుశనగ సాగైంది. జిల్లాలో మొక్కజొన్న సాధారణ సాగు 11,630 ఎకరాలు కాగా గతేడాది ఇదే సమయానికి 2502.5 ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది సాగు 7492.5 ఎకరాలకు పెరిగింది. సాధారణ సాగులో 64.42 శాతం సాగైంది. కంది సాధారణ సాగు 63,892.5 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 42,842.5 ఎకరాల్లో పంటను సాగు చేశారు. సాధారణ సాగులో 67.05 శాతం పంట ఇప్పటి వరకూ సాగైంది. గతేడాది ఇదే సమయానికి 21,625 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. మినుము సాధారణ సాగు 415 ఎకరాలు కాగా గతేడాది 15 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. ఈ ఏడాది 95 ఎకరాల్లో సాగు చేశారు. పెసలు సాధారణ సాగు 27.5 ఎకరాలు కాగా గతేడాది, ఈ ఏడాది ఆ పంటను సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనపరచకపోవడంతో ఇప్పటి వరకూ ఆ పంటను సాగు చేయలేదు. ఆముదం సాధారణ సాగు 23,077.5 ఎకరాలు కాగా గతేడాది ఇదే సమయానికి 9697.5 ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది ఆముదం సాగు 14,960 ఎకరాలకు పెరిగింది. సాధారణ సాగులో 64.83 శాతం పంట సాగైంది. సోయాబీన్ సాధారణ సాగు 307.5 ఎకరాలు గతేడాది అసలు సాగు చేయలేదు. ఈ ఏడాది ఇప్పటి వరకూ 220 ఎకరాల్లో పంటను సాగు చేశారు. పసుపు సాధారణ సాగు 305 ఎకరాలు సాగా ఆ పంటను సాగు చేసేందుకు రైతులు ముందుకు రాలేదు. దీంతో గతేడాది ఆ పంటను అసలు సాగు కాలేదు. ప్రస్తుతం 5 ఎకరాల్లో నామమాత్రంగా సాగు చేశారు. ఉల్లి సాధారణ సాగు 39,245 ఎకరాలు కాగా గతేడాది ఇదే సమయానికి 7,772.5 ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది ఉల్లి సాగు 13,032.5 ఎకరాలకు పెరిగింది. టమోటా సాధారణ సాగు 6515 ఎకరాలు కాగా గతేడాది 1,122.5 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. ఈ ఏడాది 2700 ఎకరాల్లో సాగు చేశారు.

ఈ ఏడాది పంటల సాగు ఇలా..

పంట	సాగు శాతం
వరి	0.38
జొన్న	0.97
సజ్జ	95.85
మొక్కజొన్న	64.42
కొర్ర	140.08
కంది	67.05
వేరుశనగ	52.55
ప్రొద్దుతిరుగుడు	9.59
ఆముదం	64.83
పత్తి	43.96
మిరప	5.72
ఉల్లి	33.21
ఇతర పంటలు	18.99
మొత్తం	**42.99**

పలు పంటలకు తెగుళ్లు, వర్షాభావం దెబ్బ

గతేడాది తెగుళ్ల ఆశించడం, వర్షాభావం వల్ల పంటలు దెబ్బతినడంతో పలు పంటల వైపు రైతులు ఆసక్తి చూపలేదు. దీంతో ఈ ఏడాది ఆ పంటల సాగు తగ్గింది. వరి సాగు గతేడాది కంటే ఈ ఏడాది తగ్గింది వరి సాధారణ సాగు 31,927.5 ఎకరాలు కాగా గతేడాది 697.5 ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ కేవలం 120 ఎకరాల్లో మాత్రమే సాగైంది. సాధారణ సాగులో 0.38 శాతం మాత్రమే సాగు చేశారు. ప్రొద్దుతిరుగుడు సాధారణ సాగు 1955 ఎకరాలు కాగా గతేడాది ఇదే సమయానికి 445 ఎకరాల్లో సాగైంది. ఈ ఏడాది ఇప్పటి వరకూ 187.5 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. జిల్లాలో మిరప సాధారణ సాగు 74,995 ఎకరాలు గతేడాది ఇదే సమయానికి 8502.5 ఎకరాలోల సాగు చేశారు. గతేడాది మిరపకు తెగుళ్ల ఆశించడం, వర్షాభావం వల్ల పంట దెబ్బతినడంతో రైతులు మిరప సాగు వైపు ఆసక్తి చూపలేదు. దీంతో ఈ ఏడాది మిరప సాగు 4387.5 ఎకరాలకే పరిమితమైంది. జిల్లాలో ఖరీఫ్‌లో ఇతర పంట సాధారణ సాగు 22,522.5 ఎకరాలు గతేడాది ఇదే సమయానికి 4,440 ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది 4,277.5 ఎకరాల్లో సాగు చేశారు.

చిరు ధాన్యాలదీ అదే పరిస్థితి...

జిల్లాలో ఖరీఫ్‌లో చిరు ధాన్యాల సాగు కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఖరీఫ్‌లో జొన్న సాధారణ సాగు 770 ఎకరాలు కాగా గతేడాది 15 ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది కేవలం 7.5 ఎకరాల్లోనే సాగైంది. సజ్జ సాధారణ సాగు 9097.5 ఎకరాలు కాగా గతేడాది 6,070 ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది 8,720 ఎకరాల్లో సాగైంది. కొర్ర సాధారణ సాగు 4210 ఎకరాలు గతేడాది కేవలం 505 ఎకరాల్లోనే పంటను సాగు చేశారు. ఈ ఏడాది కొర్ర సాగు విస్తీర్ణం 5,897.5 ఎకరాలకు పెరిగింది.

నిండుకుండలా తుంగభద్ర

- 100 టిఎంసిలకు చేరిన డ్యామ్ - 87,700 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 10 గేట్ల ద్వారా 18,786 క్యూసెక్కుల నీరు దిగువకు - ప్రమాద హెచ్చరికలు జారీ

ప్రజాశక్తి - హొళగుంద

తుంగభద్ర డ్యామ్ 100 టిఎంసిలకు చేరింది. బుధవారం 10 గేట్ల ద్వారా 18,786 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. 87,700 క్యూసెక్కుల నీరు డ్యామ్‌కు వచ్చి చేరుతోంది. కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ, ధవనగిరి, రాణి బెన్నూర్, తదితర ప్రాంతాల్లో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర డ్యామ్‌కు వరద పోటెత్తింది. ప్రస్తుతం రోజుకు 87,700 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దిగువకు 18,686 క్యూసెక్కుల నీటిని నదికి, హెచ్ఎల్‌సికి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు కూడా జారీ చేశారు. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 105 టిఎంసిలు కాగా 100 టిఎంసిలకు చేరిందని బోర్డు సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

మెప్మా, ఆర్‌పిలకు రూ.10 వేలు వేతనం చెల్లించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మెప్మా ఆర్పిలకు గత రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మూడేళ్ల కాల పరిమితి సర్కులర్ రద్దు చేయాలని, వేతనానికి పనికి ముడి పెట్టకుండా రూ.10 వేల చెల్లించాలని ఆర్‌పిల సంఘం గౌరవాధ్యక్షులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శి ఉమాదేవి డిమాండ్ చేశారు. బుధవారం ఎపి మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం జిల్లా సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభావతి అధ్యక్షతన నిర్వహించారు. పి.నిర్మల, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో 20 ఏళ్లుగా పని చేస్తున్న ఆర్పిలకు కనీస వేతనాలు చెల్లించకుండా ఉద్యోగ భద్రత లేకుండా ఎస్ఎల్ఎఫ్ ఉద్యోగులైనప్పటికీ ప్రభుత్వమే వీరిపై పెత్తనం చెలాయించి పొదుపు సంఘాల మహిళలకు ఎలాంటి హక్కులు లేకుండా ప్రభుత్వం చేయటం అన్యాయమన్నారు. నిలుపు చేసిన మొబైల్ లాగిన్స్ పునరుద్దరించాలని కోరారు. గత ప్రభుత్వం రూ.10 వేల వేతనం చెల్లిస్తామని జీవో విడుదల చేసినప్పటికీ గ్రేడింగ్ విధానం ద్వారా ఎవరికీ రూ.పదివేల వేతనం రావడం లేదన్నారు. రూ.మూడు నుంచి ఐదు వేలలోపు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని జీవోను మార్పు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్పిల టిఎల్ఎఫ్ నాయకులు జి.ధనలక్ష్మి, సంఘం నగర అధ్యక్ష, కార్యదర్శి రుద్రమ్మ, షబాన, నాయకులు శ్యామల, సుజాతలు మాట్లాడుతూ మెప్మా అధికారులు ఆర్పిలపై పెత్తనం చెలాయిస్తున్నారని మొబైల్ లాగిన్‌ను నిలుపుదల చేసి వాళ్లని మానసికంగా హింసిస్తున్నారని అన్నారు. నాలుగు నెలలుగా బకాయి ఉన్న వేతనాలని వెంటనే చెల్లించాలని, రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో ఆందోళన పోరాటానికి మెప్మా ఆర్పి లందరూ సిద్ధంగా ఉండాలన్నారు. సిఐటియు నగర నాయకులు టి.రాముడు, పర్వీన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల

మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పూర్తి కావాలి

- కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - ఆదోని/రూరల్

వచ్చే విద్యా సంవత్సరంలోపు ఆదోని మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పూర్తి కావాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని సమీపంలో జరుగుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. మెడికల్ కళాశాల సమగ్ర స్వరూపం, నీటి సరఫరా, తదితర అంశాలను మ్యాప్ ద్వారా పరిశీలించి, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కళాశాల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదోని మెడికల్ కళాశాల నిర్మాణాలను పరిశీలించామని తెలిపారు. మెడికల్ కళాశాలకు సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ రెండు విభాగాలు పూర్తయ్యాయని చెప్పారు. హాస్టళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, వీటిలో ఒకటి పూర్తి కాగా, ఇంకొకటి పైకప్పు స్థాయి వరకు వచ్చిందని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని ఆదేశించారు. కళాశాలకు అవసరమైన నీటి సరఫరా కోసం రూ.30 కోట్లతో ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన అనుమతులు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. కళాశాల నిర్మాణాలు పూర్తయిన తర్వాత కేంద్ర బృందం పరిశీలించి, విద్యాసంవత్సరం ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం కలెక్టర్ రంజిత్ బాషా, ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మలు మెడికల్ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఎపిఎంఎస్ఐడిసి ఇఇ శ్రీనివాసరెడ్డి, ఆదోని తహశీల్దార్ హసీనా సుల్తానా, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు

సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని నాగలాపురం గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి కలెక్టర్ సిబ్బందితో ఆరా తీశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్ ద్వారా వైద్య సేవలు అందుతున్న తీరుపై సిబ్బందిని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఎల్ఎల్‌సి నీటి విడుదల గురించి రైతులకు చెప్పారా లేదా అని అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.

నాగలాపురంలో పర్యటన

మండలంలోని నాగలాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ రుచి చూశారు. మధ్యాహ్న భోజనం కోసం వండిన పదార్థాలను పరిశీలించారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల ఆవరణలో ఉన్న వంటశాలను పరిశీలించారు. కట్టెల పొయ్యి మీద వంటలు చేయడాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే గ్యాస్ స్టౌవ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ భోజనం చేశారు. అన్నం చాలా మెత్తగా ఉడికించారని తెలిపారు. విద్యార్థులకు మంచిగా, నాణ్యతతో కూడిన భోజనాన్ని అందజేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో పుస్తకాలు, బ్యాగ్స్, షూస్, సాక్స్, యూనిఫారం అందజేశారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శానిటేషన్, తాగునీటి సరఫరా గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. డి.రామాంజనేయులు అనే వ్యక్తితో కలెక్టర్ మాట్లాడుతూ... తాగునీరు ఎన్ని రోజులకోకసారి వస్తున్నాయని, పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే తాగునీటి కుళాయి వద్ద నీటిని పట్టుకుంటున్న వారి వద్దకు వెళ్లి రోజుకు ఎన్ని గంటల వరకు నీరు వస్తున్నాయి, నీరు బాగున్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. కలెక్టర్ స్వయంగా కుళాయి నీటిని పట్టుకొని తాగి, నీళ్ల బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. డిఇఒ సామ్యూల్, డిపిఒ నాగరాజు నాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో తనిఖీలు

ఆదోని ప్రభుత్వాస్పత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆదోని ప్రభుత్వాస్పత్రి, పడకల సామర్థ్యం, వైద్య సిబ్బంది నియామకం చేపట్టాలని కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. ఆస్పత్రిలో సమస్యల గురించి ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ నాగేశ్వర రావు, డిపిఒ నాగరాజు నాయుడు, ఆదోని ప్రభుత్వాస్పత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ నాయుడు, ఆదోని మెడికల్ కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ వాణిశ్రీ, ఆదోని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

యువతను నిరాశపరిచిన బడ్జెట్ : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు తీవ్రమైన నిరాశ కలిగించారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ తెలిపారు. డివైఎఫ్ఐ జిల్లా కమిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ మాటల్లో ఉపాధి కల్పన ఉంది తప్ప చేతల్లో లేదని విమర్శించారు. ముఖ్యంగా కర్నూలు జిల్లా రైల్వేవ్యాగన్ నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం, జిల్లాలో కొత్త రైల్వే లైన్లు లేకపోవడం, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ రద్దు చేయకపోవడం, కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నిధుల కేటాయింపు లేకపోవడం నిరుద్యోగులను తీవ్రంగా నిరాశపరిచిందని తెలిపారు. ఓర్వకల్ పారిశ్రామిక మౌలిక వసతులకు నిధులు అన్నారు తప్ప ఎంత అనేది చెప్పలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల పేరు చెప్పి బడా కార్పొరేట్లకు రూ.కోట్లు కట్టబెడుతుంది తప్ప అదే డబ్బుతో ప్రభుత్వ కంపెనీలను మెరుగుపరచడం, ప్రభుత్వమే చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువత ఉపాధి కల్పించే ఆలోచన చేయలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యులుగా ఉన్న తెలుగుదేశం రాష్ట్రానికి అప్పుగా ఇచ్చిన డబ్బు మినహా ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వ గ్రాంటును సాధించడంలో విఫలమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెనకబడిన రాయలసీమలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఊసే ఎత్త లేదని ఆవేదన చెందారు. కర్నూలు జిల్లాలో భారీ చేనేత పరిశ్రమ గతంలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో మోడీమిత్ర పేరుతో ఏర్పాటు చేస్తామని ఇతర రాష్ట్రాలకు తరలించారని చెప్పారు. కనీసం ఈ బడ్జెట్‌లో అయినా జిల్లాకు అలాంటి ప్రాజెక్టు వచ్చి ఉంటే మూడు లక్షల మందికి ఉపాధి దొరికేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలన్నా, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నా ఏకైక మార్గం ప్రత్యేక హోదాతోనే సాధ్యమన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్‌బాష, అబ్దుల్లా పాల్గొన్నారు.

యూనివర్సిటీని అభివృద్ధి చేయండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



రాయలసీమ యూనివర్సిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా వైస్ ఛాన్సలర్‌ను విన్నవించారు. బుధవారం రాయలసీమ వర్సిటీ ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ఎన్‌టికె నాయక్‌ను ఎస్ఎఫ్ఐ ప్రతినిధిబృందం కలిసింది. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లా తోపాటు జిల్లా నాయకులు రామకృష్ణ ఉన్నారు. అనంతరం యూనివర్సిటీ కన్వీనింగ్ కమిటీ ఎన్నుకున్నారు. యూనివర్సిటీ కన్వీనర్‌గా రామకృష్ణ, కో-కన్వీనర్‌గా మౌలాలి, సందీప్ నాయక్, గణేష్, అభి, రాజేష్, రాజు, దానియేలు, రవి, అలీ తదితరులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం రూ.200 కోట్లను కేటాయించాలన్నారు.నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాత పట్ల వివక్ష

కిసాన్‌ఘాట్‌లో నిరసన తెలుపుతున్న పట్టణ పౌరసంక్షేమ సంఘం నాయకులు

పట్టణ పౌరసంక్షేమ సంఘం విమర్శ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాత పట్ల పాలకులు, ప్రజాప్రతినిధులు వివక్ష చూపుతున్నారని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు విమర్శించారు. పాత బస్టాండ్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం, జడ్‌పి ఆవరణంలో గాంధీ విగ్రహం, పాణ్యం నియోజకవర్గ పరిధిలోని వీకర్‌సెక్షన్ కాలనీలోని స్వాతంత్ర సమరయోధులు సుందరయ్య పార్కు నిర్మాణం, మెడికల్ కాలేజీ సమీపంలోని కోట్ల కిసాన్ ఘాట్ నిర్వహణలపై ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు వివక్ష చూపుతున్నారని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, సివి.వర్మ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి టి.మద్దిలేటి విమర్శించారు. బుధవారం పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కిసాన్ ఘాట్‌లో పర్యటించి అక్కడ నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ పాత బస్టాండ్ లో రోడ్డుపైన రోడ్డువేశారని, అక్కడ ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ రోడ్డు వేయకుండా వదిలేశారన్నారు. జెడ్‌పి దగ్గర ఉన్న గాంధీ విగ్రహం, కలెక్టరేట్ ఎదుట ఉన్న ఎన్టీఆర్ సర్కిల్లో గత ఐదేళ్ల నుండి 5 మొక్కలు కూడా నాట లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటులో మొదటి ప్రతిపక్ష నాయకులు, స్వాతంత్ర సమరయోధులు పుచ్చలపల్లి సుందరయ్య పార్కు గోడలను, మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి కిసాన్ ఘాట్ లో దాదాపు 25 కు పైగా శిలాఫలకాలు ఎవరు కూలగొట్టారు? లేక అవే కూలిపోయాయా? కూలగొట్టింటే వారిపై చర్యలు ఏమైనా తీసుకున్నారా? కూలిపోయి ఉంటే ఎందుకు నిర్మించలేదు? అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదేశాలు, స్థానిక సంస్థల పాలకవర్గాల తీర్మానం మేరకు రూ.కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కట్టడాలపై సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల వివక్ష చూపుతున్నారన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని సుందరయ్య పార్కు గోడలు కిసాన్ ఘాటులో శిలాఫలకాలను కూలగొట్టిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. పిపిఎస్ఎస్. నగర నాయకులు కె.శ్రీనివాసులు, ఎస్.రమణ గౌడ్, బి.రాజు, ఎండి యూనుస్, ఎస్‌కె రెహమాన్, ఎల్.నయాం, కె.వెంకట్రామిరెడ్డి, ఉజేర్ అమ్మద్, ఎన్.విజయ్ కుమార్, టి. పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లోని ఆర్‌ఐసియుకు 4 ఎసిలు విరాళం

దాతకు ప్రభాకర్‌రెడ్డి అభినందన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల న్యూ రెస్పిరేటరీ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు (ఆర్ఐసి యు) నాలుగు ఎసిలను విరాళంగా ప్రవాస భారతీయ వైద్యురాలు డాక్టర్ పూడర్ల అనుపమ అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు ప్రవాస భారతీయ వైద్యురాలు డాక్టర్ అనుపమ పూడర్ల ఎండి, యుఎస్ఎ 1988 బ్యాచ్ ఆమె తల్లి పసల రెడ్డెమ్మ జ్ఞాపకార్థం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు రూ.మూడు లక్షల విలువ గల నాలుగు ఎసిలను విరాళం అందజేసినట్లు తెలిపారు. న్యూఆర్ఐసియు విభాగానికి అత్యాధునిక వైద్య పరికరాలు డాక్టర్ రంగా రెడ్డి, 1964 బ్యాచ్ వారు 12 మానిటర్‌లు, రూ.12 లక్షల విలువ గల ఈ వైద్య పరికరాలు విరాళంగా అందించారని తెలిపారు. 21న చిన్నపిల్లల వార్డులో అత్యవసరమైన కేసులకు ఇసిజి తీయడానికి, ఇసిజి మిషన్ ఇవ్వడానికి ముందుకొచ్చిన డాక్టర్ రామ్ మోహన్ కొప్పర్తి, ఎండి నియోనాటాలజిస్ట్, అడ్వకేట్ మెడికల్ గ్రూప్, చికాగో, యుఎస్ఎ వారు ఆసుపత్రికి విరాళంగా అందించారని అన్నారు. ఈ నెల 3న ప్రవాస భారతీయ వైద్యుడు డాక్టర్ చామర్తి సుబ్బారావు కెఎంసి 1971 బ్యాచ్ పూర్వపు వైద్యుడు, ఇసిజి త్రీ ఛానల్ మిషన్‌ను విరాళంగా అందజేశారు అన్నారు. ఆయన డాక్టర్ రామ్ మోహన్ కొప్పర్తిని స్ఫూర్తిగా తీసుకొని ఇసిజి మిషన్ ఇవ్వడానికి ముందుకొచ్చినట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఎవరైనా డొనేషన్ రూపంలో దాతలు ముందుకొచ్చి వైద్య పరికరాలు ఇవ్వాలనుకున్న వారు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కింద ఇవ్వాలని దాతలను కోరారు. మెడికల్ అసోసియేషన్ సభ్యులు, అమెరికాలో ఉండే వైద్యులు, ఆసుపత్రికి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు విరాళం ఇచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఒ డాక్టర్ వెంకటరమణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జిజిహెచ్‌కు 4 ఎసిలు విరాళంగా ఇచ్చిన ఎసిలను చూపుతున్న డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి (ఇన్‌సెట్‌లో దాత డాక్టర్ పూడర్ల అనుపమ)

పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి

డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటిన ప్రిన్సిపల్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బుధవారం మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ జె.హేమంత్, ఎ.సత్యనారాయణ, కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎ. వెంకటస్వామి, మధుసుధాకర్, ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ ఆర్ కామ్లి నాయక్ ల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు-2డిపో పరిధిలోని గ్రామాలకు బస్సు రవాణాసమస్యల పరిష్కారం, సలహాలు స్వీకరించుటకు 25న ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు 2డిపో మేనేజర్ బి.సర్దార్ హుస్సేన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు సూచనలకు 9959 225794 సెల్ నెంబర్‌కు ఫోన్‌చేసి తెలపాలని కోరారు.

ఘనంగా అయ్యంకి వెంకటరమణయ్య జయంతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతిని నిర్వహించామని గ్రంథాలయ ఉప గ్రంథ పాలకులు వి.పెద్దక్క చెప్పారు. బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమానికి కృషి చేసిన వ్యక్తిగా అయ్యంకి. వెంకటరమణయ్య పనిచేసిన మొట్టమొదటి గ్రంథాలయ స్థాపకుడుగా , గ్రంథాలయ సర్వస్వం అనే పత్రికను స్థాపించిన వ్యక్తి అన్నారు. గ్రంథాలయాలకి చేసిన కృషికి గ్రంథాలయ పితామహుడుగా బిరుదు వచ్చిందని చెప్పారు. ఈ మహనీయుడు నేషనల్ లైబ్రరీ వీక్స్ జరగడానికి కూడా అయ్యంకి ఎంతగానో కృషి చేసినారన్నారు. ఆయన గ్రంథాల సర్వస్వం పత్రికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ సిబ్బంది, రీడర్స్ ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుండమ్మ కుమారుని పరామర్శిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- ఎస్పీ బిందు మాధవ్

ప్రజాశక్తి - ఆలూరు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్పీ బిందు మాధవ్ హెచ్చరించారు. బుధవారం రాత్రి ఆలూరు పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్ల పరిధిలో నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

నకిలీ విలేకరులపై నిఘా

నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని ఆలూరు జర్నలిస్టులు ఎస్పీని కోరారు. కొందరు నకిలీ విలేకరులు వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ వేసుకొని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ స్పందిస్తూ... కలెక్టర్ జారీ చేసిన అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులు మాత్రమే వాహనాలకు ప్రెస్ స్టిక్కర్స్ కలిగి ఉండాలని తెలిపారు. నకిలీ విలేకరులపై నిఘా ఉంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిఐ వెంకటేశ్వర్లు, ఎఎస్ఐ ఓబులేసు ఉన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలోని నాగనాథనహళ్లి గ్రామంలో హత్యకు గురైన గుండమ్మ కుమారుడు కిశోర్ కుమార్‌ను ఎస్పీ జి.బిందు మాధవ్ పరామర్శించారు. ఆదోని డీఎస్పీ శివనారాయణ స్వామి, ట్రెయినీ డీఎస్పీ ధీరజ్, స్పెషల్ బ్రాంచి సిఐ నాగరాజ్ యాదవ్, ఆదోని గ్రామీణ సిఐ నిరంజన్ రెడ్డి, ఇస్వీ, ఆదోని రూరల్ ఎస్ఐలు శ్రీనివాసులు, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- రాజకీయాలకతీతంగా పని చేయాలి - ఎంపిపి గిరిజమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి గిరిజమ్మ

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపిపి వై.గిరిజమ్మ అధికారులను కోరారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మునెప్ప అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో సభ దృష్టికి వచ్చిన, వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులందరూ రాజకీయాలకు అతీతంగా పని చేయాలని ఆమె కోరారు. పలు శాఖలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ పనుల వివరాలను చదివి వినిపించారు. గ్రామాల్లో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ల వద్ద నీటిని సేకరించి పరిక్షలు నిర్వహించాలని తహాశీల్దార్ శ్రీధర్ మూర్తి ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వేద స్వరూపను ఆదేశించారు. గృహ నిర్మాణానికి ఇసుక అవసరమైన వారు వాగుల్లో, వంకల్లో ఉచితంగా తీసుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ సి.విశ్వనాథ్ రెడ్డి, జడ్‌పిటిసి సభ్యులు మజ్జిగ గోవిందమ్మ, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, సర్పంచి భీమయ్య పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- ఎడిఎ మోహన్ విజయకుమార్

ప్రజాశక్తి -దేవనకొండ

రికార్డులను తనిఖీ చేస్తున్న మోహన్ విజయకుమార్

మండలంలో ఎరువులు, విత్తన దుకాణదారులు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పత్తికొండ ఎడిఎ మోహన్ విజయ్ కుమార్, ఎఒ సురేష్ బాబు హెచ్చరించారు. బుధవారం దేవనకొండలోని సత్య సాయి ఏజెన్సీస్ ఎరువుల షాపులో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎరువులను ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విక్రయిస్తే షాప్ లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతూ ఎరువులు, పురుగు మందులు కొన్న తర్వాత రసీదు తప్పక తీసుకోవాలని సూచించారు. కౌలుకు సాగు చేసుకునే రైతులు కౌలు గుర్తింపు కార్డు కోసం ఆ గ్రామ సచివాలయ రెవెన్యూ అధికారి లేదా రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు. ఎఇఒలు జయరాం, రంగన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి

- యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉన్నత పాఠశాలలో 3500 మందికిపైగా విద్యార్థులతో పాఠశాల కిటకిటలాడుతోందని, ఇంతమంది విద్యార్థులకు 60 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఒక్కో ఉపాధ్యాయుడు 50 మందికి పైగానే విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించి ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. పాఠశాలలో బోధనేతర పనులు ఉపాధ్యాయుల చేత చేయించడం వల్ల బోధనకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఉన్నత పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించాలని కోరారు. అలాగే పాఠశాలలకు గ్రాంట్స్‌ను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాడు-నేడు పనుల ద్వారా తరగతి గదులు పూర్తికాకపోవడంతో ఒకే తరగతిలో కొంతమంది విద్యార్థులు, కొంతమంది తరగతి బయట కూర్చొని పాఠాలు వినే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను విచ్ఛిన్నం చేస్తూ తీసుకొచ్చిన జిఒ 117ను రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాలలను 1 నుంచి 5వ తరగతి వరకు యథావిధిగా కొనసాగించాలని కోరారు. రాష్ట్రంలో ఒకే సిలబస్, ఒకే పరీక్ష విధానం ఉండాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షులు కె.సురేష్ కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు దావీదు, జిల్లా అధ్యక్షులు రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి, ఆర్థిక కార్యదర్శి యెహోషువా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమణి, రాష్ట్ర కౌన్సిలర్ జె.ఎల్లప్ప, జిల్లా కార్యదర్శులు దేవపాల్, నరసింహులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కౌలన్న, రామాంజనేయులు, బి.రాఘవేంద్ర రాజు, చంద్రపాల్, అల్లాబకాష్, భీమేష్, రాజశేఖర్, సుధాకర్, ప్రకాష్, మద్దిలేటి, జి.బాబు, వెంకట్రాముడు, హనుమంతు, బిజి.మాదన్న పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను కూలుస్తాం

- కమిషనర్ రామచంద్రరెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో త్వరలోనే నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కట్టడాలను కూలుస్తామని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ రోడ్డులో లక్ష్మి వెంకటేశ్వర స్వీట్ షాప్ వద్ద మురుగు కాలువపై ఉన్న దుకాణాలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. మున్సిపల్ రోడ్డులో దుకాణాలకు ముందు కాలువపై చాలామంది దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. వారందరికీ ముందస్తుగా హెచ్చరికలు చేస్తామన్నారు. తొలగించకపోతే కూల్చేస్తామని హెచ్చరించారు. ఐదు రోజులు గడువు ఇస్తున్నామని, ఆలోపు తీసేయాలని తెలిపారు. లేకపోతే జెసిబితో కూల్చి వేస్తామని హెచ్చరించారు. స్కూల్ గేటు వద్ద సిగరెట్లు, పాన్ మసాలా అమ్మకాలు జరగకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కమిషనర్‌ను కోరారు.

ప్రజారోగ్యంపై పర్యవేక్షించాలి

- ఐఒఆర్‌డి బాలన్న

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ పెంచాలని గ్రామంలో విధులు నిర్వర్తించే వైద్య సిబ్బందికి ఇఒఆర్‌డి బాలన్న సూచించారు. బుధవారం మండలంలోని నేమకల్లు, మజరా గ్రామమైన సంగాలలో ఇఒఆర్‌డి బాలన్న ఆధ్వర్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను, వాటి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం నేమకల్లు ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, పసిపిల్లల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు ఉన్నంత వరకు సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఏమాత్రం పొరపాటు జరిగినా సిబ్బంది బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రంలోనూ, బయట ఆవరణంలోనూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అంగన్ వాడీ పిల్లల ఆరోగ్యంపై గ్రామంలో విధులు నిర్వర్తించే ఎఎన్‌ఎం, ఆశాలు నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలన్నారు. రెవెన్యూ కార్యదర్శి ఈరన్న, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ బాలరంగమ్మ, ఆశాలు రాధమ్మ, ఈరమ్మ, ఆయా ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బాధితుని పరామర్శిస్తున్న ఉమాపతి నాయుడు

టిడిపి నాయకునికి పరామర్శ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని బైపాస్ వద్ద ప్రమాదానికి గురై గాయపడి చికిత్స పొందుతున్న టిడిపి నాయకుడు మంగళి నాగరాజు అల్లుడిని ఆదోనిలోని మధు హాస్పిటల్‌లో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు బుధవారం పరామర్శించారు. అందుతున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. ఆయన వెంట తిమ్మప్ప, ఆరెకల్ రామకృష్ణ, కృష్ణారెడ్డి, చిట్టిబాబు, మంగళి నాగరాజు ఉన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

- ఇఒఆర్‌డికి ఎస్‌ఎఫ్‌ఐ వినతి

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరులోని హాస్టల్ పరిసర ప్రాంతాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల ఉపాధ్యక్షుడు గిరి మూర్తి కోరారు. బుధవారం ఇఒఆర్‌డి ప్రకాష్ నాయుడుకు హాస్టల్ విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అరికెర రోడ్డులో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్, బీసీ బాలుర కళాశాల మేనేజ్‌మెంట్ హాస్టల్, కెజిబివి, గిరిజన గురుకుల బాలికల, ఆశ్రమ పాఠశాల, మోడల్ స్కూల్ హాస్టల్ పరిసర ప్రాంతాల్లో డ్రెయినేజీ కాలువలో మురుగునీటి కారణంగా దోమల బెడద ఎక్కువగా ఉందని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో మురుగు నుంచి దుర్వాసన, దోమల ద్వారా విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు. పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ మండల నాయకులు సర్వేశ్, ఉపేంద్ర పాల్గొన్నారు.

శ్రావణ మాసోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - కౌతాళం

శ్రావణమాస ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సూచించారు. బుధవారం మండలంలోని ఉరుకుంద గ్రామంలో 2024 శ్రావణమాసోత్సవాల సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ నాగరాజ్ గౌడ్ అధ్యక్షతన దేవస్థానం డిప్యూటీ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి హెచ్.జె.వెంకటేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడారు. ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 3 వరకు జరిగే శ్రావణమాసోత్సవాల్లో ఉరుకుంద ఈరన్న స్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని తెలిపారు. భక్తులకు మౌలిక సదుపాయాలు తాగునీరు, విద్యుత్, శానిటేషన్, పార్కింగ్, బారికేడ్లు, బస్సు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉత్సవాల సమయంలో ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రవాణా సౌకర్యానికి ముఖ్యమైన రోడ్లలో గుంతలుంటే వాటిని పూడ్చివేసి మరమ్మతులు చేపట్టాలని ఆర్‌అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణారెడ్డికి సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతతో పాటు బారికేడ్లు, సిసి ఫుటేజ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం శ్రీనరసింహ ఈరన్న స్వామి దేవస్థానం వారి 2024 శ్రావణ మాసోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. అదనపు పార్కింగ్ కోసం పలు ప్రదేశాలను పరిశీలించారు. పాలక మండలి మాజీ సభ్యులు కొట్రేష్ గౌడ్ పుణ్యక్షేత్రంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, రాత్రి సమయంలో భక్తుల కోసం ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. పుణ్యక్షేత్రం చుట్టుపక్కల మద్యం అమ్మకాలను అరికట్టాలని కోరారు. అంతకుముందు ఉరుకుంద ఈరన్న స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన సబ్ కలెక్టర్‌కు ఆలయ పెద్దలు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, సతీష్ నాయుడు, కురుగోడు, చిరంజీవి, తహశీల్దార్ అలెగ్జాండర్, ఆర్‌అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఆర్‌టిసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డాక్టర్ బాలమురళి, సిఐ ప్రసాద్, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, సెబ్ సిఐ విన్నీ లత, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

దర్శించుకుంటున్న సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

మహారాజశ్రీ కర్నూలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 667/2020

పి. చాముండేశ్వరి ... వాది

-Vs-

S. Tawassif Awez
Business H.No. 87/687, Madha Nagar,
B.Camp, Kurnool. ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబర్ దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 85,833.00 ముందు వడ్డీ కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 07-08-2024వ తేది పగలు 10:30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

N.B. Babu
K. Rama Krishna
వాదిపరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ. నెం. 582/2023 ఇన్ అప్పీల్ దావా.నెం. /2023

యం.రంగబాబు. ...అర్జీదారు/అప్పలెంటు

-ఎదురు-

జి.భారతమ్మ. ...రెస్పాండెంటు

రెస్పాండెంటుకు నోటీసులు

జి.భారతమ్మ భర్త లేటు జి.సాయి గురుమూర్తి, గృహిణి, ఇంటి.నెం.44/104, ప్రకాష్‌నగర్, కర్నూలు సిటి.

పై నెంబరు అర్జీలో అర్జీదారు రెస్పాండెంటుపై అప్పీలు దావా దాఖలు చేయుటలో 24 రోజులు అలస్యమును మన్నిచమని కోరుతూ పై కోర్టులో అర్జీ దాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 25-7-2024 వతేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :25-7-2024

యస్.హనీఫ్,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

ఎస్సీ బాలుర హాస్టల్‌కు మరమ్మతులు చేపట్టాలి

- కలెక్టర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ వినతి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో ఉన్న ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్ భవనానికి మరమ్మతులు చేపట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కోరారు. బుధవారం కలెక్టర్ రంజిత్ బాషాకు వినతిపత్రం అందజేశారు. పట్టణ శివారులో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ శిథిలావస్థకు చేరుకుందని, అక్కడ ఉండేందుకు విద్యార్థులు మొగ్గు చూపడం లేదని తెలిపారు. ఆరేకల్‌లో నిర్మించిన మైనార్టీ ఐటిఐ కళాశాలను వెంటనే ప్రారంభించాలని కోరారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ... సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఘనంగా జాషువా వర్ధంతి

ప్రజాశక్తి - హోళగుంద

పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో బుధవారం గుర్రం జాషువా వర్ధంతి నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అనంతపురం ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.రంగస్వామి, హోళగుంద ఎంఇఒ-1 సత్యనారాయణ, ఎంఇఒ-2 జగన్నాథ్, హెచ్.చిదానంద హాజరయి జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని వందవాగిలి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యా వారోత్సవాల్లో భాగంగా శిక్ష సప్తాహ కార్యక్రమంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సొసైటీ మాజీ ఛైర్మన్ మల్లికార్జున, టిడిపి నాయకులు అబ్దుల్లా, గర్జప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్‌వై.శేషాద్రి, ఉపాధ్యాయులు కలాంబాష, ఎన్.ఈరన్న, కె.జంబునాథ, సుమిత్ర హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు శేషాద్రి మాట్లాడుతూ... క్రీడలు విద్యార్థులకు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.

మదరసా పిల్లలకు అన్నదానం

- ఘనంగా మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బషీర్ అహ్మద్ వర్ధంతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బషీర్ అహ్మద్ జ్ఞాపకార్థం సుమారు 100 మంది మదరసా పిల్లలకు అన్నదానం చేపట్టారు. బుధవారం పట్టణంలోని లారీ అసోసియేషన్ కాంప్లెక్స్ వద్ద బషీర్ అహ్మద్ 4వ వర్ధంతిని ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్ మాట్లాడారు. బషీర్ అహ్మద్ పదవి ద్వారా ప్రజలకు రాజకీయంగా ఒక ప్రజా ప్రతినిధిగా ఎనలేని సేవలు అందించారని వివరించారు. అలాంటి వ్యక్తి మరణించడం ఎంతో బాధాకరమని తెలిపారు. అతను చనిపోయి నాలుగేళ్లు గడిచిపోయినా ఇంకా అందరితో బషీర్ అహ్మద్ కలిసి ఉన్నారనే భావన ఉంటుందని పేర్కొన్నారు. బషీర్ అహ్మద్ మిత్రులు రియాజ్, భీమారెడ్డి, ప్రకాష్ జైన్, పక్కీర్ సాహెబ్, తెలుగు రాముడు మాట్లాడుతూ... బషీర్ అహ్మద్ రెండు సార్లు హజ్ యాత్రకు వెళ్లారని, పలు మసీదులకు వెళ్తూనే నిత్యం ముస్లింలకు అందుబాటులో ఉండి వారికి సహకరించేవారని గుర్తు చేశారు. ఆయనలాగే ఆయన కుమారులు ఎదగాలని ఆకాంక్షించారు. వైసిపి సీనియర్ నాయకులు రియాజ్ అహ్మద్, హాజీ వహబ్, కొమ్ము రాజు, షబ్బీర్, షాబుద్దీన్, వాహిద్, గడ్డం నారాయణరెడ్డి, సన్నిహితులు తెలుగు రాముడు, పక్కీర్ సాహెబ్, ప్రకాష్ జైన్, కుమారుడు ఇర్ఫాన్, సోదరులు చాంద్ పీరా, రాజాచాంద్, మేనల్లుడు ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు వహబ్, వెంకటేష్, లుక్మాన్, మిత్రులు పెయింటర్ శ్రీను, గురవయ్య, రసూల్, కృష్ణ, మస్తాన్, గఫూర్, సైపుల్లా, విలేకరులు గిప్సన్, రెహమాన్, శంకర్ పాల్గొన్నారు.

చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కుటుంబసభ్యులు



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

జిజిహెచ్‌లో సిటి స్కానింగ్ సదుపాయం కల్పించాలి

- కలెక్టర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ప్రభుత్వాస్పత్రిలో ఉచిత సిటి స్కానింగ్, ఎంఆర్ఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, తిప్పన్న డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ రంజిత్ బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదోని ప్రభుత్వాస్పత్రిలో అన్ని రకాల జబ్బులకు వైద్యులను నియమించి, మెరుగైన వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. పెరిగిన పడకల సంఖ్యకు అనుగుణంగా స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన వైద్య పరికరాలు లేకపోవడంతో కర్నూలుకు రెఫర్ చేస్తున్నారన్నారు. ఆస్పత్రిలో తగిన సంఖ్యలో వీల్ ఛైర్స్ ఏర్పాటు చేయాలని, కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ... ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశులు, వీరేష్, కృష్ణమూర్తి, వీరారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మోడల్ పాఠశాల సందర్శన

- ఎన్‌సిసి విద్యార్థినులకు సర్టిఫికెట్ల ప్రదానం

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని ఎపి మోడల్ పాఠశాలను ఎన్‌సిసి-9 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జోబి ఫిలిప్ బుధవారం సందర్శించారు. ప్రిన్సిపల్ షాహినా పర్వీన్ ఆధ్వర్యంలో గతేడాది 8, 9వ విద్యార్థినులకు ఎన్‌సిసి 'ఎ' సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్‌సిసిలో చేరడం వల్ల విద్యార్థినులకు దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఐకమత్యం పెంపొందుతాయని తెలిపారు. ఈ లక్షణాలను అలవర్చుకొని విద్యార్థినులు చదువులో ప్రతిభ చూపడంతో పాటు భవిష్యత్తులో ఇష్టమైన రంగంలో రాణించి, సమాజంలో ఉత్తమ పౌరులుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఎన్‌సిసి సర్టిఫికెట్లు పొందిన విద్యార్థినులతో పాటు వారికి శిక్షణ ఇచ్చిన ఎన్‌సిసి సిటిఒ, ఉపాధ్యాయులు పద్మావతిని అభినందించారు.

విద్యార్థినులతో ఎన్‌సిసి అధికారులు, పాఠశాల సిబ్బంది

'మౌలిక వసతులకు ప్రాధాన్యత'



ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామంలో మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచి కరివేముల సావిత్రి తెలిపారు. బుధవారం బెల్డోన గ్రామంలో సర్పంచి సావిత్రి, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో తహశీల్దార్ పద్మజ సచివాలయ కార్యాలయ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారుల్లో పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడారు. నీటి కుళాయిల దగ్గర చెత్త, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వాటర్ ట్యాంకులను తప్పనిసరిగా నెలలో రెండు సార్లు పరిశుభ్రత చేయించాలని సూచించారు. వీధుల్లో ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేసి లిక్విడ్, బ్లీచింగ్ పౌడర్‌ను వారానికి రెండు సార్లు వేయించేలా సర్పంచి చొరవ తీసుకోవాలని తెలిపారు. టిడిపి నాయకులు గోవిందు, విఆర్ఒ పెద్దన్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి

- పెద్దహ్యాట గ్రామస్తులు

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని పెద్ద హ్యాట గ్రామానికి చెందిన విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బుధవారం డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెద్దహ్యాట నుంచి హోళగుంద పాఠశాల, కళాశాలకు విద్యాభ్యాసం కోసం సుమారు 50 మంది విద్యార్థులు కాలినడకన రాను, పోను మొత్తం 16 కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. విద్యార్థినులు స్థానిక పాఠశాలలో (పెద్దహ్యాట) 5వ తరగతి వరకే చదివి మధ్యలో మానేస్తున్నారని చెప్పారు. ఉన్నత తరగతులకు హోళగుందకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు అమ్మాయిలను పొలం పనులకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి, బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. మాదాసి కురువ సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి మల్లయ్య, మాలమహానాడు జిల్లా కార్యదర్శి వీరభద్ర, బిజెపి మండల కన్వీనర్ ప్రసాద్, టిడిపి మాజీ కన్వీనర్ వీరన్న గౌడ్, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, మాదాసి కురువ సంఘం మండల అధ్యక్షులు పంపాపతి, చిన్నహ్యాట కృష్ణ, గర్జప్ప, బిజెపి నాయకులు బసవ, బెనకప్ప, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

- ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- దేవనకొండ

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని హెల్త్, పంచాయతీ సిబ్బందికి మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మండలంలోని తెర్నేకల్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలో రహదారికిరువైపులా వర్షపు నీరు ఆగిన నీటి చూసి హెల్త్ విభాగం వారికి సూచనలు ఇచ్చారు. ఇది మళ్లీ పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బస్టాండ్‌లోని మెయిన్ రోడ్డు, పుల్లపురం రస్తా, వడ్డెగేరి, తెల్లవంక, మసీదు ముందు, ఎస్సీ కొత్త కాలనీ, ఎస్సీ బాలికల వసతి గృహం, జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, కలరా, డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయని తెలిపారు. వాటి నివారణకు ఆయిల్ బాల్స్‌ను, బ్లీచింగ్ పౌడర్‌ను వేయించినట్లు చెప్పారు. ఎంపిడిఒ ఇద్రూస్ బాష, సర్పంచి మొగతాల్ అరుణ్ కుమార్, ఇఒఆర్‌డి సూర్య నారాయణ, పంచాయతీ కార్యదర్శులు రాము, సునీత, విఆర్ఒ మునీర్, ఇంజినీర్ అసిస్టెంట్ గోపాల్, టిడిపి నాయకులు చిన్న రాముడు, చిన్న తిమ్మప్ప, వెంకప్ప, నాగేష్, రాజు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A : 30/2022
in
F.D I.A NO.7/17
in
O.S.No. 55/2011

Between:
మద్దినేని అంజనీ మరియు ఇతరులు ...పిటీషనర్లు
మరియు
మద్దినేని వెంకటేశ్వర్లు మరియు ఇతరులు
..... రెస్పాండెంట్లు

To
1) మద్దినేని వెంకటేశ్వర్లు, S/o. late తిరుపతయ్య.
2) మద్దినేని రఘు బాబు, S/o వెంకటేశ్వర్లు,
3) బెల్లం నాగరాణి W/o జగదీష్
4) మద్దినేని అన్నపూర్ణ W/o వెంకటేశ్వర్లు
(Allare R/o. దిబ్బనకల్లు గ్రామం, ఆదోని మండలం, కర్నూలు జిల్లా)

పై నెంబరు గల పిటీషనులో మీకు ఎన్ని సార్లు పై కోర్టు వారు నోటీసులు పంపినను మీరు ముట్టని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వార ది.02-08-2024 న మీకు నోటీసు నిమిత్తం వాయిదా అయివున్నది. కాన వాయిదా రోజున ఉదయం 10:30 ని.లకు మీరు స్వయముగా గానీ లేక ప్లీడరు గారి ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను . లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
Telanakula Suresh Babu
Advocate, Parchur -523169.
Cell : 9440333262